క్లుప్తంగా

సమస్యాత్మక గ్రామాల పరిశీలన



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ ఖజన్‌సింగ్, అధికారులు

మద్దిపాడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దొడ్డవరం, పెదకొత్తపల్లి అంజయ్యనగర్‌ను ఎన్నికల అబ్జర్వర్ ఖజన్‌సింగ్ ఆదివారం మధ్యాహ్నం పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలు, వాటి వివరాలను ఎలక్షన్ సెల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని, అక్కడి ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ అనూరాధ, ఎస్‌ఐ మహేష్, ఎలక్షన్ సెల్ ఆపరేటర్ మరియదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన సీఐకి ప్రశంసలు

మార్కాపురం: ఇటీవల గిద్దలూరులో జరిగిన ఒక హత్య కేసులో నిందితులను 24 గంటల్లోనే అరెస్టు చేసి కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన సీఐ ఆవుల వెంకటేశ్వర్లును ఎస్పీ సుమిత్ సునీల్ గరుడ్ అభినందించారు. ఆదివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ప్రశంసపత్రాన్ని ఎస్పీ అందించారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటేయండి



రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి



బాలినేనితో పాటు భారీగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

- గత ఎన్నికల్లో చెప్పినవన్నీ చేశాం
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తాం
- కొత్తపట్నం మండలంలో రోడ్ షోలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

కొత్తపట్నం: గత ఐదేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి మరోసారి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపట్నం మండలంలోని ఆలూరు గ్రామం నుంచి ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఆలూరు, గాదెపాలెం, బీరంగుంట, గుండమాల, మోటుమాల గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముందుగా ఆలూరు, గాదెపాలెం, బీరంగుంట, గుండమాల, మోటుమాల గ్రామాలకు కొన్ని కిలోమీటర్ల దూరం నుంచి బైక్‌లు, కార్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు నిర్వహించి బాలినేనికి ఘనంగా స్వాగతం పలికారు. అభిమానులు గజమాలతో ఆయనను సత్కరించారు. ముందుగా ఆలూరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. చర్చిలో ప్రార్థనలు చేశారు. ఎస్సీకాలనీ, బీరంగుంట కాలనీలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాదెపాలెంలో కోదండరామస్వామి ఆలయంలో పూజలు చేశారు. చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుండమాల, మోటుమాల గ్రామాల్లోని రామాలయాల్లో పూజల అనంతరం రోడ్ షో నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ తన దగ్గరకు ఎవరొచ్చినా పార్టీలకు అతీతంగా పనిచేసి పెట్టినట్లు తెలిపారు. తాను ఎవ్వరికీ హాని చేసే వ్యక్తిని కాదన్నారు. నిష్పక్షపాతంగా సేవలందించడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో పెట్టని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో పెట్టి విజయవంతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు. 2019 ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ నూరు శాతం సీఎం అమలు చేశారని వివరించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం ఎన్నో హామీలిచ్చి ఒక్కటి కూడా నెరవేర్చలేదని బాలినేని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో మండలంలోని అన్ని గ్రామాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలను తాను పంపిణీ చేసిన విషయాన్ని బాలినేని గుర్తుచేశారు. కరోనా సోకిన వారికి ప్రత్యేక చికిత్స అందేలా చూశానన్నారు. ఆలూరు గ్రామానికి, అల్లూరు నుంచి చేజర్ల వెళ్లే రోడ్డును రూ.7 కోట్లతో పూర్తి చేశామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు, జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు. మోటుమాల గ్రామంలో 250 మంది రైతులకు 350 ఎకరాల భూ పంపిణీ చేశామన్నారు. రూ.23 కోట్లతో మండలంలో విద్యుత్ ఆధునికీకరణ పనులు పూర్తి చేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.

గుండమాల గ్రామస్తులను ఎప్పటి నుంచో వెంటాడుతున్న భూ సమస్యను పరిష్కరించి పట్టాలు, పాస్‌పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. రొయ్యల చెరువుల రైతులకు రూ.25 లక్షలతో కొత్త విద్యుత్ లైన్ వేసి సమస్యను తీర్చామన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లడానికి ఎన్నో ఇబ్బందులు పడుతుంటే గుండమాల బీచ్‌కు గ్రావెల్ రోడ్డు వేశామని బాలినేని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సైకం లక్ష్మీశారద, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి వీరరాఘవరావు, మండల యూత్ అధ్యక్షుడు ములకా రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దాచూరి గోపాల్‌రెడ్డి, ఆలూరు సర్పంచ్ పూనూరి మాధవి, గాదెపాలెం సర్పంచ్ గాదె సుబ్బారెడ్డి, మోటుమాల సర్పంచ్ కోడూరి గోపి, గుండమాల సర్పంచ్ కారాని జయరావు, దొడ్ల రాజగోపాల్‌రెడ్డి, చాగంటి సుధాకర్‌రెడ్డి, శైలేష్, ఎంపీటీసీ సభ్యుడు పురిణి వెంకట్రావు, పల్లప్రోలు జానకిరామిరెడ్డి, గాదె తేజమోహన్‌రెడ్డి, గాదె శ్రీనివాసరెడ్డి, పల్లపోలు హనుమారెడ్డి, గాదె వెంకటశేషమ్మ, ఈతముక్కల మోషే, భద్రారెడ్డి, ఈతముక్కల ప్రసాద్, గాదె కోటిరెడ్డి, జజ్జర సాంబయ్య, చంద్రశేఖర్, మల్లికార్జున్, శ్రీరాములు, వర్మ, పురిణి కృష్ణారెడ్డి, కోడూరి వెంకటరెడ్డి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం పిన్నింటివారిపాలెం, పాదర్తి గ్రామాల్లో బాలినేని రోడ్ షో నిర్వహించగా, స్థానిక నాయకులు, ఎంపీటీసీ గుడి అరుణ, సర్పంచ్ కట్టా సౌందర్య, కట్టా శేఖర్, పాలేటి ఆంజనేయులు, జజ్జన శ్రీను, ఎలగాల హరినారాయణ, మూగ బాలాజీ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

- రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఒంగోలు వన్‌టౌన్ సీఐ లక్ష్మణ్



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ లక్ష్మణ్

ఒంగోలు సబర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు వన్‌టౌన్ సీఐ ఎం.లక్ష్మణ్ హెచ్చరించారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లు ఎన్నికల్లో ఇష్టానుసారం వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. రౌడీషీటర్లను, సస్పెక్టులను ఇప్పటికే బైండోవర్ చేసుకున్నామని, ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికలను ప్రశాంతంగా, సామరస్యంగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఒక్కో రౌడీషీటర్‌ను వ్యక్తిగతంగా విచారించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తర్లుపాడు: ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సుమిత్ సునీల్ హెచ్చరించారు. ఆదివారం తర్లుపాడు మండలంలోని గొర్రుగుంతలపాడులో ఎన్నికల నిబంధనలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజు ప్రతిఒక్కరూ ప్రశాంతంగా ఉండాలని, ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి, పోలీసులకు సహకరించాలని కోరారు. బందోబస్తు సమర్థంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో దర్శి డీఎస్పీ అశోక్‌వర్ధన్, సీఐ మల్లికార్జున్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

అందరివాడు.. బాలినేని



30వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని శచీదేవి



27వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని కోడలు శ్రీకావ్య

- ఆయనను గెలిపిస్తేనే ఒంగోలు నగరాభివృద్ధి
- పేదలకు ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత బాలినేనిది
- ఎన్నికల ప్రచారంలో బాలినేని శచీదేవి, శ్రీకావ్య, రమణమ్మ

ఒంగోలు అర్బన్: కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరినీ తన సొంత మనిషిలా భావించి ఆదరించే అందరివాడు మన ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అని ఆయన సతీమణి బాలినేని శచీదేవి, కోడలు శ్రీకావ్య, అక్క రమణమ్మ కొనియాడారు. ఆయనను ఆరోసారి కూడా ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక 30వ డివిజన్‌లో వేర్వేరుగా వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజాపానగల్ రోడ్డులోని అడ్డరోడ్లు, గద్దలగుంట హరిజనవాడ, ఎస్‌సీకాలనీ, సీతారామపురం, గంగచెరువు, మామిడిపాలెం, బిశ్వాస్‌నగర్ ప్రాంతాల్లో కరపత్రాలు అందజేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నగరానికి బాలినేని చేసిన సేవలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

భారీ సంఖ్యలో స్థానిక నాయకులు, అభిమానులు పాల్గొని వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శచీదేవి మాట్లాడుతూ వాసన్నతోనే ఒంగోలు నగరాభివృద్ధి సాధ్యమన్నారు. ఆరోసారి గెలిపిస్తే నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతిరోజూ తాగునీరు, నగర సుందరీకరణ పనులు పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. నగరపాలకసంస్థ పరిధిలోని పేదలకు ఇచ్చిన మాట మేరకు 24 వేల మందికి ఇళ్ల స్థలాలిచ్చిన ఘనత బాలినేనికి దక్కుతుందన్నారు. మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే ఆ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు కూడా చేపడతామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ ప్రెసిడెంట్ మురళి, కార్పొరేటర్ చంద్రకళ, నాయకులు కాకుమాను సునీల్‌రాజ్, సోమశేఖర్, చిటితోటి రాంబాబు, శిఖామణి, నాని, ఈదుపల్లి రేణుక, రామారావు, తాటిపర్తి చిరంజీవి, స్వరూప్, కొమ్మలపాటి రవి, ఆనంద్, చిరంజీవి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

మాటపై నిలబడే బాలినేనికే ఓటేయాలి : శ్రీకావ్య

మాటపై నిలబడే వ్యక్తి బాలినేని శ్రీనివాసరెడ్డి అని, ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బాలినేనిని గెలిపించాలని ఆయన కోడలు బాలినేని శ్రీకావ్య కోరారు. ఆదివారం స్థానిక 27వ డివిజన్‌లోని చర్చి బజారు, జక్రయ్య హాస్పిటల్ రోడ్డు, రామమందిరం ఎదురు రోడ్డు, తదితర ప్రాంతాల్లో శ్రీకావ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేస్తూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి బాలినేనిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జడ వెంకటేష్, పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ రెడ్డి పరమేశ్వరరావు, నాయకులు గంటా రామానాయుడు, నాయకులు కొమ్ము శామ్యేలు, పాలూరి కృష్ణారెడ్డి, సుశాకర్ పాటిబండ్ల, చిట్టి ప్రభాకర్, సతీష్, నవీన్, అలేఖ్య, వాణి, మల్లేశ్వరి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్‌లో భారీగా అభివృద్ధి...

ఒంగోలు సబర్బన్: నగరంలోని 15వ డివిజన్‌లో అధికంగా అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి శచీదేవి తెలిపారు. ఆదివారం డివిజన్‌లోని సంతపేట సాయిబాబా గుడి పరిసరాల్లో గల అపార్ట్‌మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాలినేని విజయానికి ప్రతిఒక్కరూ పాటుపడాలని కోరారు. డివిజన్‌లో మహిళలతో మమేకం–స్త్రీ శక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇప్పటికే డివిజన్‌లో చాలా అభివృద్ధి పనులు జరిగాయని, ఇంకా కొన్ని పనులు జరుగుతున్నాయని వివరించారు. రామ్‌నగర్‌లోని గ్రీన్ బెల్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మరి కొన్ని పనులు మంజూరై ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లనూ ఫ్యాన్ గుర్తుపై వేసి బాలినేని శ్రీనివాసరెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, రామ్‌నగర్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ వాకా రంగారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆనం శ్రీనివాసులురెడ్డి, మల్లవరపు అంజిరెడ్డి, రమాదేవి, ఎస్‌డీ ఇస్మాయిల్, చైతన్య, పసుపులేటి ఆదిలక్ష్మి, శివాజీ, దాకా శేషిరెడ్డి, వాకా అంజమ్మ, వాకా శేషిరెడ్డి, సుమతి, వాకా శేషమ్మ, మేకల రమణమ్మ, ఎం.విజయలక్ష్మి, ఆనం ప్రవీణ్‌కుమార్, ఎం.పేరమ్మ, షకీలా, శ్రీలక్ష్మి, రమ, తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో...

ఒంగోలు అర్బన్: స్థానిక 31వ డివిజన్‌లో కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ప్రజలంతా ఓటేసి ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. తాజాగా విడుదల చేసిన 2024 ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మిడసల మధు, శ్రీరాములు, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో...

ఒంగోలు సెంట్రల్: సంక్షేమ పథకాలన్నీ కచ్చితంగా ప్రజలకు చేరాలంటే వాసన్నను ఎమ్మెల్యేగా, జగనన్నను సీఎంగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక 48వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామకోటేశ్వర నగర్‌లో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి శేషిరెడ్డి, కో ఆర్డినేటర్ నరేంద్రరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరభద్రరావు (వీరు), జాని, రాము, స్టీఫెన్, మాదవ, నాగరాజు, చిరంజీవి, రమణ, మాధవి, గృహలక్ష్మి, బాదులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, కోటేశ్వరి, శ్రీను, మధు, తదితరులు పాల్గొని ఒంగోలు ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. నాయకులతో పాటు గృహసారథులు, మాజీ వలంటీర్లు పాల్గొన్నారు.



31వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు, నాయకులు



సీతారామపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాలినేని సోదరి రమణమ్మ



48వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

వైఎస్సార్ సీపీలోకి 25 కుటుంబాలు



వైఎస్సార్ సీపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

- పార్టీ కండువాలు వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

మోటుమాల (కొత్తపట్నం): జనసేన పార్టీ నుంచి 25 కుటుంబాలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. మోటుమాల గ్రామ సర్పంచ్ కోడూరి గోపి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్‌లో అందరూ కలిసికట్టుగా పని చేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో అందరికీ అనుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లాష్..ఫ్లాష్...

ఆర్టీసీ బస్సు దగ్ధం



రోడ్డుపై ఉన్న ప్రయాణికులు



మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది



దగ్ధమైన బస్సు ముందు భాగం

- షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సులో మంటలు
- ప్రయాణికులు సురక్షితం

ఒంగోలు సబర్బన్: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన టంగుటూరు మండలంలోని ఐటీసీ వద్ద ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో చోటుచేసుకుంది. ప్రయాణికుల వివరాల మేరకు.. ఆదివారం తెలంగాణకు చెందిన కోదాడ డిపో బస్సు తిరుపతి నుంచి హైదరాబాద్‌కు 23 ప్రయాణికులతో బయలుదేరింది. సరిగా ఐటీసీ దగ్గరకు రాగానే బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన బస్సు డ్రైవర్ వెంటనే బస్సు ఆపి ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకు దించాడు. వెంటనే అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. రెండు ఫైరింజన్లు ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చాయి. ఈఘటనలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

రైల్వే స్థలాల సమస్యను పరిష్కరిస్తాం



రైల్వే స్థలాల సమస్యపై బాధితులతో మాట్లాడుతున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి

- వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు అర్బన్: స్థానిక 20, 21, 31 డివిజన్లకు సంబంధించిన రైల్వే స్థలాల సమస్యను మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని ఆ పార్టీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం 31వ డివిజన్‌లో రైల్వే స్థలాల్లోని గుడిసెవాసులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రితో మాట్లాడి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహకారంతో రైల్వే స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి శ్రీనివాసరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ యనమల నాగరాజు, 31వ డివిజన్ కార్పొరేటర్ తన్నీరు నాగజ్యోతి, నాగేశ్వరరావు, ఇతర నాయకులు స్వరూప్, గుంజి ఏడుకొండలు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చీమకుర్తి: చీమకుర్తి ప్రభుత్వ హైస్కూల్లో 1985–86 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చీమకుర్తిలో జరిగింది. వైఎస్సార్ సీపీ అద్దంకి పరిశీలకుడు మారం వెంకారెడ్డి కూడా అదే బ్యాచ్‌లో పదో తరగతి చదువుకున్నట్లు తెలిపారు. ఆయన కూడా పాల్గొని తోటి మిత్రులతో ఆనందంగా గడిపారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మారం వెంకారెడ్డి, పూర్వ విద్యార్థులు

వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- మంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్



ఇనమనమెళ్లూరులో ప్రచారం నిర్వహిస్తున్న మేరుగు చందన్, నాయకులు

మద్దిపాడు: వైఎస్సార్ సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి మేరుగు నాగార్జున కుమారుడు చందన్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని ఇనమనమెళ్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సంతనూతలపాడు ఎమ్మెల్యేగా మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీటీసీ వాశా కోటిరెడ్డి, గ్రామ నాయకులు ఆకుల శ్రీనివాసరావు, గద్దె జాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో మంత్రి మేరుగు ప్రార్థనలు



చర్చిలో మంత్రి మేరుగు నాగార్జునతో ఫాదర్ జార్జి హెర్బెట్, తదితరులు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీలోని లార్డ్స్ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో మంత్రి మేరుగు నాగార్జున ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చికి వచ్చిన వారికి సందేశం అందించారు. ఈ సందర్భంగా పలువురితో ఆయన ముచ్చటించారు. అనంతరం అక్కడ తేనీటి విందులో పాల్గొన్నారు. ఆయన వెంట చర్చి ఫాదర్ జార్జి హెర్బెట్, మేకల మైకేల్, తదితరులు పాల్గొన్నారు.